

తీన్మార్ మల్లన్న-ఎమ్మెల్సీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు


# తెలంగాణ జీవగడ్డ

ఎడిటర్: మోటపలుకుల వెంకట్

డిజిటల్ పత్రిక








ఎడిటర్ : మోటపలుకుల వెంకట్ , సోమవారం 06-04-2026 సంపుటి :02 సంచిక : 163 పేజీలు :04 వెల : 3.00


# ఇరాన్‌పై రెచ్చిపోయిన ట్రంప్



ఇంటర్నెట్ డెస్క్: హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్ వెనక్కు తగ్గుతున్నట్టు కనిపించకపోవడంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోయారు. హోర్ముజ్‌ను తెరవాలంటూ ఇరాన్‌ను ఇష్టారీతిన తిడుతూ నెట్టింట పోస్టు పెట్టారు.

3 లో




# కో-ఆప్షన్ దక్కేదెవరికో..?

జగిత్యాల, ఏప్రిల్ 5: మున్సిపాలిటీల్లో కో-ఆప్షన్ పదవికి నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో అందరి దృష్టి ఆ పదవుల వైపు మళ్లింది. ఇంతకాలం నామినేటెడ్ పదవులపై ఆశలు పెట్టుకున్న ద్వితీయ శ్రేణి నాయకులు ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కో మున్సిపాలిటీలో నలుగురికి అవకాశం లభించనుంది. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో కొత్త పాలకవర్గాలు కొలువు దీరడంతో కో-ఆప్షన్ పదవులపై ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి అవకాశం దక్కని, ఎన్నికల సమయంలో కష్టపడిన సీనియర్ నేతలు, ముస్లిం మైనారిటీలకు కో-ఆప్షన్ పదవులు ఇస్తామని అధికార, విపక్ష పార్టీలు సైతం బుజ్జగింపులు చేశాయి.

**మున్సిపాలిటీల్లో కో-ఆప్షన్ పదవికి నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో అందరి దృష్టి ఆ పదవుల వైపు మళ్లింది. ఇంతకాలం నామినేటెడ్ పదవులపై ఆశలు పెట్టుకున్న ద్వితీయ శ్రేణి నాయకులు ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కో మున్సిపాలిటీలో నలుగురికి అవకాశం లభించనుంది.**

ఐదు మున్సిపాలిటీలకు గాను రాయికల్ మినహా జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి మున్సిపాలిటీల్లో అధికార పార్టీ పాగా వేసింది. రాయికల్ మున్సిపాలిటీని మాత్రం బీఆర్ఎస్ దక్కించుకుంది.

3 లో



# ఆయనను జైలుకు పంపుతాం

అస్సాం ముఖ్యమంత్ర హిమంత బిశ్వా శర్మపై కాంగ్రెస్ సీనిర్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన అత్యంత అవినీతిపరుడని, విద్వేషాలు వ్యాప్తి చేస్తున్న ముఖ్యమంత్రి

3 లో

# ట్రాన్స్‌జెండర్ల ఆత్మగౌరవమే లక్ష్యం

హైదరాబాద్, ఏప్రిల్ 4 : సమాజంలో ఏళ్ల తరబడి వివక్షకు గురవుతున్న ట్రాన్స్‌జెండర్లు ఆత్మగౌరవం, ఆర్థిక స్వావలంభనతో జీవించాలన్నదే తమ ప్రభుత్వ దృక్పథమని రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. గచ్చిబౌలిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హోటల్ మేనేజ్‌మెంట్ క్యాంప్‌సలో ట్రాన్స్‌జెండర్ల సాధికారతకు సర్కారు చేపట్టిన 3 ప్రత్యేక నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలను శనివారం ఆయన ప్రారంభించారు. 50 మందికి కారు డ్రైవింగ్, ఎన్ఐటీహెచ్ఎం ద్వారా 25 మందికి హోటల్ మేనేజ్‌మెంట్-క్యాంటీన్ చెఫ్ విభాగాల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. తెలంగాణ స్టేట్ ఏవియేషన్ అకాడమీ ద్వారా 16 మందికి డ్రోన్ పైలట్ శిక్షణనందిస్తున్నట్లు మంత్రి అడ్లూరి తెలిపారు.





తెలంగాణ జీవగడ్డ
ఎడిటర్: మోటపలుకుల వెంకట్ డిజిటల్ పత్రిక
జనరల్ న్యూస్
సోమవారం
06.04.2026



# కారు కన్సల్టెన్సీ పేరుతో మోసాలు


- కోరుట్లలో బట్టభయలైన జై భజరంగ్ కన్సల్టెన్సి భాగోతం
- రిపేర్‌లకు దగ్గరలో ఉన్న కారులను అమాయకులకు అంటగడుతున్న వైనం
- డబ్బులు తీసుకుని కారులను దొంగతనంగా లాక్కపోతున్న నిర్వాహకులు
- మూడులక్షల డెబ్బై వేలు, తులం బంగారు చైన్ మాయం
- వీరితో అంటకాగుతున్న కోరుట్ల పోలీసులు?
- జై భజరంగ్ కన్సల్టెన్సీ పై విచారణ చేపట్టాలని కోరుతున్న భాదితులు
- రేపటి నుండి జై భజరంగ్ కన్సల్టెన్సీ,
- కోరుట్ల ఎస్సై చీకటి ఒప్పందాలపై వరుస కథనాలు
- పోలీసు ఉన్నతాధికారులు ఇంటలిజెన్స్ సర్వే నిర్వహించాలి
- తప్పు చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్





జై భజరంగ్ కార్ కన్సల్టెంట్
విక్రయ ఒప్పంద పత్రం
06/11/2025 16:43


జై భజరంగ్ కార్ కన్సల్టెంట్
విక్రయ ఒప్పంద పత్రం
13/10/2025 14:00


జై భజరంగ్ కార్ కన్సల్టెంట్
విక్రయ ఒప్పంద పత్రం
13/10/2025 14:00


జై భజరంగ్ కార్ కన్సల్టెంట్
విక్రయ ఒప్పంద పత్రం
13/10/2025 14:00

**తెలంగాణ జీవగడ్డ, కోరుట్ల**

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని జై భజరంగ్ కార్ కనల్టెన్సీ లో జరుగుతున్న భాగోతాలు బట్టబయలు అయ్యాయి.. రిపేర్ కు దగ్గరలో ఉన్న కారులను అయామయకులకు అంటగట్టి డబ్బులు ముట్టిన తర్వాత రిజిస్ట్రేషన్ చేయకుండా అమ్మిన కారులను కిరాయి గూండాలతో బలవంతంగా లాక్కోపోతున్న విషయాలు వెలుగులోకి వచ్చాయి.. వివరాల్లోకి వెళితే కోరుట్ల పట్టణం రాంనగర్ కు చెందిన చెక్కపల్లి నవీన్, కుర్ర అంజనేయులు అనే వ్యక్తులు ఆవారాగా తిరుగుతు ఉండేవారు.. ఈ క్రమంలోనే నవీన్ అనే వ్యక్తి ఒక ప్రైవేట్ కంపెనీలో చిన్న ఉద్యోగంలో చేరి అందులో మోసాలకు పాల్పడంతో సదరు సంస్థ నవీన్ అనే వ్యక్తిని బయటకు పంపడం జరిగింది.. ఇంతలో అమాయకులను మోసం చేయాలనే ఉద్దేశ్యంతో జై భజరంగ్ పేరుతో కార్ కన్సల్టెన్సీ ప్రారంభించి మోసాలు చేయడం మొదలుపెట్టారు.రిపేర్ కు దగ్గరలో ఉన్న కారులను తీసుకువచ్చి అమాయకులకు అంటగడుతూ మోసాలకు తెరలేపారు. ముందుగా కారు అమ్మి డబ్బులు తీసుకుని రిజిస్ట్రేషన్ చేయకుండా ఇబ్బందులకు గురిచేసి గూండాలతో అమ్మిన కారులను బలవంతంగా లాక్కపోవడం వీరికి దినచర్యగా ఉంటుందని సమాచారం. తాజాగా మోటపలుకుల వెంకట్ అనే వీరి చేతిలో మోసపోవడంతో కూఫీ లాగడంతో కన్సల్టెన్సీ నిర్వాహకుల భాగోతం బహిర్గతం అయింది. వెంకట్ అనే వ్యక్తికి మొదట రెండు లక్షల యాభై వేలకు ఐటెన్ కారు అమ్మడం జరిగింది.కారు సంబందించి పూర్తి డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయాలని కోరడంతో సదరు కన్సల్టెన్సీ నిర్వాహకులు సతాయించడంతో మద్యవర్తుల చొరవతో రిజిస్ట్రేషన్ చేశారు.కన్సల్టెన్సీ నిర్వాహకుల కుట్ర తెలియక మోటపలుకుల వెంకట్ అదే కన్సల్టెన్సీలో ఐ టెన్ కార్ రిటర్న్ ఇచ్చి క్రెటా ఆరు లక్షల అరవై వేలకు కొనుగోలు చేసి పూర్తి డబ్బులు ఆన్ లైన్ లో కొంత, చెక్ ద్వారా మరికొన్ని పూర్తి డబ్బులు చెల్లించాడు.ఈ క్రమంలో మరో చిన్న కారు తీసుకునే ఉద్దేశంతో ఐ టెన్ స్పోర్ట్స్ కారును మూడు లక్షల పదిహేను వేలకు కొనుగోలు చేసి లక్ష రూపాయలు చెల్లించి మిగతా డబ్బులకు వారం సమయం పెట్టాడు. ఇంతలోనే కారు ఇంజన్ పాడయిపోవడంతో మిగతా డబ్బులు చెల్లింపులో ఆలస్యం జరిగింది. ఇంతలో జై భజరంగ్ కార్ కన్సల్టెన్సీ నిర్వాహకులు అసలు స్వరూపం బహిర్గతమైంది. రాత్రి పూట గూండాలను తీసుకుని ఇంటి మీదకు దాడికి రావడంతో నవీన్, అంజనేయులు లతో పాటు మరో ఇద్దరిపై పోలీస్ కేసు నమోదైంది.దీంతో కోరుట్ల పోలీసుల అండతో అసలు డ్రామాకు తెరలేపారు.పూర్తి డబ్బులు చెల్లించిన క్రెటా కారును ముగ్గురు గూండాలు బలవంతంగా లాక్కొనిపోయారు. వీరితో కోరుట్ల హెడ్ కానిస్టేబుల్ తోడుగా ఉండటం ఆశ్చర్యాన్ని కలిగించే అంశంగా ఉంది. ఈ విషయంపై కోరుట్ల ఎస్సై చిరంజీవి ప్రశ్నిస్తే హెడ్ కానిస్టేబుల్ ను నేనే పంపిన అని నిస్సిగ్గుగా సమాధానం రావడం జరిగింది. ఇంతలో తనకు జరిగిన అన్యాయంపై షోషల్ మీడియా వేధికగా తనకు జరిగిన అన్యయాన్ని ప్రశ్నిస్తే కోరుట్ల ఎస్సై అబద్దపు ప్రెస్ నోట్ రిలీజ్ చేసి మోటపలుకుల వెంకట్ పరువు తీసేందుకు జరిగిన కుట్రలో పాలుపంచుకున్నాడు. ఈ సంఘటనపై ఎవరెవరి హస్తం ఉందనేదానిపై వరుస కథనాలు సాక్ష్యాలతో బయటపెడుతానని మోటపలుకుల వెంకట్ స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని వాడుకుని ఒక దండుపాళ్యం ముఠా తనపై కుట్ర చేస్తుందని, నిజాలు అతి త్వరలో బయటపడుతాయని వెంకట్ తెలిపారు.

# కో-ఆప్షన్ దక్కేదెవరికో..?




జగిత్యాల, ఏప్రిల్ 5: మున్సిపాలిటీల్లో కో-ఆప్షన్ పదవికి నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో అందరి దృష్టి ఆ పదవుల వైపు మళ్లింది. ఇంతకాలం నామినేటెడ్ పదవులపై ఆశలు పెట్టుకున్న ద్వితీయ శ్రేణి నాయకులు ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కో మున్సిపాలిటీలో నలుగురికి అవకాశం లభించనుంది. జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల్లో కొత్త పాలకవర్గాలు కొలువు దీరడంతో కో-ఆప్షన్ పదవులపై ఆశావహుల్లో ఉత్కంఠ నెలకొంది. మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి అవకాశం దక్కని, ఎన్నికల సమయంలో కష్టపడిన సీనియర్ నేతలు, ముస్లిం మైనారిటీలకు కో-ఆప్షన్ పదవులు ఇస్తామని అధికార, విపక్ష పార్టీలు సైతం బుజ్జగింపులు చేశాయి. ఐదు మున్సిపాలిటీలకు గాను రాయికల్ మినహా జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, ధర్మపురి మున్సిపాలిటీల్లో అధికార పార్టీ పాగా వేసింది. రాయికల్ మున్సిపాలిటీని మాత్రం బీఆర్ఎస్ దక్కించుకుంది.

ఫఐదు మున్సిపాలిటీల్లో బలాబలాలు..

జగిత్యాల బల్దియాలో 50 వార్డులు ఉండగా కాంగ్రెస్ 23, బీజేపీ 6, బీఆర్ఎస్ 4, ఎంఐఎం 2, స్వతంత్రులు 15 మంది విజయం సాధించారు. మెట్‌పల్లిలో 26 మంది కౌన్సిలర్లకు గాను బీజేపీ 10, బీఆర్ఎస్ ఆరు, కాంగ్రెస్ ఆరు, స్వతంత్రులు నలుగురు గెలుపొందారు. రాయికల్ మున్సిపల్‌లో 12 స్థానాలకు గాను మూడు కాంగ్రెస్, ఐదు బీజేపీ, మూడు బీఆర్ఎస్, ఒకరు స్వతంత్రులు గెలుపొందారు. ధర్మపురిలో 15 స్థానాలకు గాను మొత్తం కాంగ్రెస్ కైవసం చేసుకొని క్లీన్ స్వీప్ చేసింది. కోరుట్లలో 33 స్థానాలకు గాను కాంగ్రెస్ 18, బీఆర్ఎస్ 8, బీజేపీ 6, స్వతంత్రులు ఒక స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

అర్హతలు..

మున్సిపాలిటీల్లో కో-ఆప్షన్ సభ్యుల ఎంపికలో పలు నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. ఒక్కో మున్సిపాలిటీ పరిధిలో నలుగురు సభ్యులను నియమించిన పక్షంలో వారిలో పరిపాలన అనుభవం కలిగిన వారికి రెండు పోస్టులు కేటాయిస్తుండగా...అందులో రెండు మహిళలకు కేటాయిస్తారు. కో-ఆప్షన్ సభ్యుడి పోస్టుకు దరఖాస్తు చేసేందుకు మున్సిపల్ కౌన్సిల్ ఓటరు జాబితాలో రిజిష్టర్ అయి ఉండడంతో పాటు 21 సంవత్సరాలకు తగ్గకుండా వయస్సు కలిగి ఉండాలి. అలాగే మైనారిటీ వర్గానికి చెందిన వారికి కూడా కేటాయిస్తారు. అందులో కూడా ఒక పోస్టును మహిళకు రిజర్వు చేసే అవకాశం ఉంది. ఈ పదవులకు దరఖాస్తులు చేసే అభ్యర్థులు ఓటరు జాబితాలో రిజిష్టర్ అయి ఉండడంతో పాటు 21 సంవత్సరాలు పైబడి వయస్సు ఉండాలి. ఆశావహులు మైనారిటీ వర్గాలకు చెందిన వారై ఉండాలి. అన్ని అర్హతలు కలిగి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు ఫారాలతో పాటు రుజువు పత్రాలతో నిర్ణీత తేది లోపు కమిషనర్ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. ముస్లిం మైనారిటీ, క్రిష్టియన్ మైనారిటీ వర్గానికి చెందిన వారు సామాజిక సేవా కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్న మహిళలు, పాలనలో అనుభవం, నైపుణ్యం కలిగిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లేదా పట్టణ ప్రణాళిక విభాగంలో పనిచేసి గెజిటెడ్ అధికారి హోదాలో రిటైర్ అయిన ఉద్యోగులు, ఐదేళ్ల కన్నా తక్కువ కాకుండా పరిపాలన అనుభవం కలిగిన మాజీ ప్రజాప్రతినిధులు కో-ఆప్షన్ సభ్యుల పదవికి దరఖాస్తు చేసుకునేందుకు అర్హులుగా ఉంటారు. మున్సిపాలిటీల్లో విలీనమైన గ్రామాల్లోని సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులుగా ఐదేళ్లు పనిచేసిన ప్రజా ప్రతినిధులు సైతం అర్హులుగా ఉంటారు.

కౌన్సిలర్లతో సమాన హోదా..

కో-ఆప్షన్ సభ్యులుగా ఎన్నికయ్యే వారికి కౌన్సిలర్లతో పాటు సమానంగా హోదా, అధికారాలు ఉంటాయి. గౌరవ వేతనం కూడా లభిస్తుంది. మున్సిపల్ సమావేశాలకు హాజరయ్యేందుకు వీరికి అవకాశం ఉంటుంది. ప్రధానంగా మున్సిపాలిటీ పరిధిలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, సమాజంలో తగిన ప్రాతినిధ్యం లేని మైనారిటీలకు భాగస్వామ్యం చేసేందుకు ఈ పదవులను కట్టబెడతారు. వీరి ఎంపికకు మున్సిపాలిటీ పాలకవర్గం కొలువు దీరిన, తొలి సమావేశం నిర్వహించిన 45 రోజుల్లో నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉండగా అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ పదవులు ఆశించిన పలువురు ఆశావహులు ప్రజాప్రతినిధులు, చైర్మన్ల చుట్టూ తిరుగుతున్నారు.

ఫమున్సిపల్ చట్టం 2019 ప్రకారం..

తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం కో-ఆప్షన్ సభ్యులను నియమిస్తారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో మాత్రం వీరికి ఓటు హక్కు ఉండదు. కో-ఆప్షన్ సభ్యుల ఎంపికకు 45 రోజుల్లోపు మున్సిపల్ కమిషనర్‌లు ప్రత్యేకంగా నోటిఫికేషన్ విడుదల చేస్తారు. అర్హులైన అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరిస్తారు. మైనారిటీ కోటాలో పోటీ పడే వారు తమ కుల ధ్రువీకరణ పత్రం జతచేస్తే మున్సిపల్ కమిషనర్ పరిశీలిస్తారు. ఎక్కువ మంది పోటీలో ఉంటే కౌన్సిలర్లతో ఓటింగ్ నిర్వహించాలనే నిబంధన ఉంది. మున్సిపాలిటీ పాలకవర్గం ఉన్నంత వరకు వీరు పదవుల్లో కొనసాగుతారు. వరసగా మూడు సమావేశాలకు హాజరుకాకపోతే సభ్యత్వం రద్దయ్యే అవకాశం ఉంది.

# బీజేపీ జీరో సీట్ పార్టీ-యూడీఎఫ్‌దే గెలుపు

కోజికోడ్: కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీపీ విజయం సాధిస్తుందని ఆ పార్టీ ఎంపీ శశిథరూర్ అన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చూడాలని ప్రజలను కోరారు. కోజికోడ్‌లో మీడియాతో ఆదివారంనాడు మాట్లాడుతూ, ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ మధ్యనే ప్రధాన పోరు అని, అంతిమంగా యూడీఎఫ్ గెలుస్తుందని చెప్పారు. భారతీయ జనతా పార్టీ పాత్రపై అడిగినప్పుడు కేరళలో జీరో సీట్ పార్టీ బీజేపీ అని సమాధానమిచ్చారు.'గల్ఫ్‌లో ఏదైనా జరిగితే సహజంగానే అది అందరిపై పడుతుంది. ఓటు వేసేందుకు వచ్చే చాలా మంది ఇక్కడకు రాలేకపోతారు. ఎన్ఆర్ఐ సంస్థలను ఈమధ్యనే కలిసాను. దాదాపు ఆ సంస్థలన్నీ యూడీఎఫ్‌కు సపోర్ట్ ఇస్తున్నాయి. విదేశాల నుంచి ఎన్ఆర్ఐలు రాలేకపోవడం ఒక అంశమే అయినప్పటికీ నిర్ణయాత్మకం కాదన్నారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారు. ఈసారి మేము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నాం' అని శశిథరూర్ చెప్పారు.ఈ ఎన్నికల్లో బీజేపీ అవకాశాలపై అడిగినప్పుడు, బీజేపీ జీరో సీట్ల పార్టీ అని, జీరో నుంచి ఒకటి, రెండు లేదా మూడు సీట్లు రావచ్చని, అంతకు మించి మార్పేమీ ఉండదని చెప్పారు. అంతిమంగా ఎల్డీఎఫ్, యూడీఎఫ్ మధ్యనే పోటీ ఉంటుందని, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపోకుండా యూడీఎఫ్‌కు వేయాలని ప్రజలను తాము కోరుతున్నట్టు తెలిపారు. కాగా, 140 మంది సభ్యుల కేరళ అసెంబ్లీకి ఏప్రిల్ 9న ఒకే విడతలో పోలింగ్ జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.




# ఇరాన్‌పై రెచ్చిపోయిన ట్రంప్!



ఇంటర్నెట్ డెస్క్: హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్ వెనక్కు తగ్గుతున్నట్టు కనిపించకపోవడంతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదివారం సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోయారు. హోర్ముజ్‌ను తెరవాలంటూ ఇరాన్‌ను ఇష్టారీతిన తిడుతూ నెట్టింట పోస్టు పెట్టారు. మంగళవారం నుంచీ ఇరాన్‌లో నరకం తప్పదని హెచ్చరించారు. మునుపెన్నడూ చూడని స్థాయిలో పరిస్థితి దిగజారుతుందని హెచ్చరించారు.'మంగళవారం పవర్ ప్లాంట్స్‌పై దాడులు, బ్రిడ్జ్‌పై దాడులు అన్నీ కలగలిపి ఉంటాయి. ఇలాంటిది మునుపెన్నడూ చూసి ఉండరు. హోర్ముజ్‌ను తెరవకపోతే మీకు నరకం కనిపిస్తుంది.. చూస్తూ ఉండండి' అంటూ బూతులతో ట్రంప్ విరుచుకుపడ్డారు. అమెరికా డెడ్‌లైన్‌ను ఇరాన్ ఖాతరు చేయని నేపథ్యంలో ట్రంప్ నోటికొచ్చినట్టు తిడుతూ సోషల్ మీడియాలో ఈ పోస్టు పెట్టారు. ఇరాన్‌లో చిక్కుకుపోయిన ఇద్దరు పైలట్‌లను అమెరికా సైన్యం తాజాగా కాపాడింది. ఈ నేపథ్యంలో ట్రంప్ మునుపటి డెడ్‌లైన్‌ను మరోసారి గుర్తు చేశారు.

# ఆయనను జైలుకు పంపుతాం

## అసోం సీఎంపై రాహుల్ ధ్వజం

అస్సాం ముఖ్యమంత్ర హిమంత బిశ్వా శర్మపై కాంగ్రెస్ సీనిర్ నేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన అత్యంత అవినీతిపరుడని, విద్వేషాలు వ్యాప్తి చేస్తున్న ముఖ్యమంత్రి అని అన్నారు.ఆయనను జైలుకు పంపుతాం: అసోం సీఎంపై రాహుల్ ధ్వజంగువాహటి: అస్సాం ముఖ్యమంత్ర హిమంత బిశ్వా శర్మ పై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాందీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆయన అత్యంత అవినీతిపరుడని, విద్వేషాలు వ్యాప్తి చేస్తున్న ముఖ్యమంత్రి అని ఆరోపించారు. తమ పార్టీ బబ్బర్ షేర్‌లు ఆయనను జైలుకు పంపుతారనే విషయం సీఎంకు తెలుసునని పేర్కొన్నారు. అస్సాంలోని బిశ్వనాథ్‌లో ఆదివారంనాడు జరిగిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ మాట్లాడుతూ, తమ పార్టీ అస్సాంలోని ఆరు కమ్యూనిటీలకు ఎస్సీ/ఎస్టీ హోదా కల్పిస్తుందని హామీ ఇచ్చారు.మేము చాలా స్పష్టంగా చెబుతున్నారు. అస్సాంలోని 6 కమ్యూనిటీలకు ఎస్సీ, ఎస్టీ హోదా ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పాం. టీ కార్మికులకు రోజుకు రూ.450 వేతనం ఇస్తాం. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తక్కువ సమయంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తాం. ఆరు ప్రధాన నిర్ణయాలు అమలు చేస్తాం. ప్రతి మహిళకు ఎలాంటి షరతులు లేకుండా వారి అకౌంట్లలోకి నెలవారీ ఆర్థిక సాయం జమచేస్తాం. వ్యాపారం చేసుకోవాలనుకుంటే రూ.50,000 ఇస్తాం. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే జుబీన్ గార్గ్ కేసులో నిందితులపై చర్యలు తీసుకుంటాం' అని రాహుల్ చెప్పారు. ఢిల్లీ కంట్రోల్‌లోనే అస్సాం పాలన సాగుతోందని రాహుల్ విమర్శించారు. నరేంద్ర మోదీని ట్రంప్ నియంత్రిస్తుంటే, మోదీ, అమిత్‌షా కలిసి అసోం సీఎంను నియంత్రిస్తున్నారని, ఢిల్లీ నుంచే పాలన సాగిస్తున్నారని అన్నారు. హిమంత బిశ్వ శర్మ పెద్ద తప్పు చేశారని, ఆయన కుటుంబ సభ్యులను కూడా అవినీతిలో దింపారని అన్నారు. దీనిపై తాము చర్యలు తీసుకుంటామని చెప్పారు. అస్సాం ప్రజల ఐక్యతకు జుబీన్ గార్గ్ జీవితాంతం పాటుపడ్డారని, ఎవరితోనే ఆయన అనుచితంగా ప్రవర్తించలేదని చెప్పారు. హిమంత క్షమాపణలు చెప్పినప్పటికీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనను విడిచిపెట్టేది లేదని అన్నారు. అస్సాం అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 9న జరుగనుండగా, మే 4న ఫలితాలు వెలువడతాయి.






# పూజా హెగ్డే-మరో స్పెషల్ సాంగ్!

ఈ సారి.. అంతకుమించి

ఒకప్పుడు కేవలం హీరోయిన్లుగా మాత్రమే మెరిసిన తారలు, ఇప్పుడు స్పెషల్ సాంగ్స్‌తో వెండితెరపై మంటలు పుట్టిస్తున్నారు. నిజానికి ఇండస్ట్రీలో కథానాయికలకు ఉన్న క్రేజ్ కన్నా, ఐటెం భామలకే డిమాండ్ అధికంగా ఉంటోంది. ఈ క్రమంలోనే స్టార్ హీరోయిన్లు సైతం గ్లామర్ డోస్ పెంచి స్పెషల్ నంబర్లలో మెరవడానికి ఏమాత్రం వెనుకాడటం లేదు. ఇప్పటికే ఈ విభాగంలో తమన్నా భాటియా  అగ్ర స్థానంలో కొనసాగుతుండగా, ఇప్పుడు ఆ ప్లేస్‌ను టార్గెట్ చేస్తూ దూసుకొస్తోంది పొడుగు కాళ్ల సుందరి పూజా హెగ్డే పూజా హెగ్డే అంటే కేవలం నటన మాత్రమే కాదు, అద్భుతమైన డ్యాన్స్ కూడా అని ఇండస్ట్రీ వర్గాలు చెబుతుంటాయి. రంగస్థలం సినిమాలో జిగేల్ రాణిగా ఆమె చేసిన సందడి ఫుల్ పాపులర్ అయింది. ఆ పాటతో బాక్సాఫీస్ వద్ద పూజ క్రియేట్ చేసిన ఇంపాక్ట్ అంతా ఇంతా కాదు. ఆ తర్వాత అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఫ్3 చిత్రంలోనూ మెరిసి కుర్రకారును ఉర్రూతలూగించింది. కేవలం తెలుగులోనే కాకుండా, తమిళంలోనూ ఆమె తన సత్తా చాటుతోంది.గతేడాది లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన కూలీ చిత్రంలోని మోనిక సాంగ్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలి. ఈ పాట విడుదలైన క్షణం నుండే సోషల్ మీడియాను షేక్ చేసింది. దక్షిణ భారతదేశం మొత్తాన్ని ఈ పాట ఒక రేంజ్‌లో ఊపేసింది. పూజా హెగ్డే తన గ్రేస్, ఎనర్జీతో ఆ సాంగ్‌కు ఒక ప్రత్యేకమైన వెయిట్ తీసుకొచ్చింది. ప్రస్తుతం టాలీవుడ్‌లో హీరోయిన్‌గా అవకాశాలు కాస్త తగ్గుముఖం పట్టాయన్న ప్రచారం జరుగుతున్నప్పటికీ, స్పెషల్ సాంగ్స్ విషయంలో మాత్రం పూజ పేరు మార్మోగిపోతోంది.ఇక ఇప్పుడు ఫిలిం నగర్‌లో వినిపిస్తున్న తాజా వార్త ఏమిటంటే.. విజయ్ దేవరకొండ  హీరోగా, రవి కిరణ్ కోల దర్శకత్వంలో తెరకెక్కుతున్న రౌడీ జనార్ధన చిత్రంలో పూజా హెగ్డే మరోసారి స్పెషల్ సాంగ్‌లో మెరవబోతోంది. దీనికి సంబంధించిన కంపోజిషన్ కూడా పూర్తి అయిందని సమాచారం. త్వరలోనే భారీ సెట్టింగ్‌లో ఈ పాటను చిత్రీకరించేందుకు చిత్ర యూనిట్ సిద్ధమవుతోంది. మరోసారి జిల్ జిల్ జిగేల్ మంటూ సెట్‌లో మంటలు పుట్టించనుంది.మరి ఈ పాట ఏ రేంజ్‌లో సినిమాకు హైప్ తీసుకొస్తుందో చూడాలి. ఒకవైపు లీడ్ హీరోయిన్‌గా సినిమాలు చేస్తూనే, మరోవైపు స్పెషల్ సాంగ్స్‌తో తన మార్కెట్‌ను స్థిరపరుచుకుంటోంది పూజా హెగ్డే. తమన్నా లాంటి సీనియర్ తారలకు గట్టి పోటీనిస్తూ, ఐటెం సాంగ్స్ కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. మరి ఈ కొత్త ఇన్నింగ్స్‌తో పూజా హెగ్డే తన కెరీర్‌ను ఏ స్థాయికి తీసుకెళ్తుందో వేచి చూడాలి.

